# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 26 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


## 90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్వహణ పర్యవేక్షణ పనులు

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్



**నాగార్జునసాగర్,ఆగస్టు 25 మనం న్యూస్.** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఓ అండ్ ఎం నిర్వహణ పర్యవేక్షణ విభాగాన్ని నూతనంగా ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాలుగా 150 నిర్వహణ పర్యవేక్షణ పనులకు గాను 90 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ ఇరిగేషన్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ అన్నారు. గురువారం నుండి రెండు రోజులపాటు సాగర్ సందర్శన పరిశీలనలో భాగంగా నాగార్జునసాగర్ లో 20 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న స్పిలువే మర్మతుపరులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ సంబంధించిన 8 రెగ్యులేటర్ గేట్లు ,ఎడమ కాలువ సంబంధించిన మూడు గేట్లు ,ప్రధాన డ్యామ్ కు సంబంధించి రెండు చూట్ గేట్లు, డ్రైనేజ్ హెూల్స్, ఫోరస్ హెూల్స్ తోపాటు మరికొన్ని అభివృద్ధి పనులను పరిశీలించామన్నారు .వీరితోపాటు ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఎస్ ఈ నాగేశ్వరరావు, ఈ ఈ మల్లికార్జునరావు ,కర్ణాకర్, డీఎస్సీ నాగేశ్వరరావు, డిఇలు పరమేష్ మరియు ఏఈలు , జేఈలు ఉన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, ఆగస్టు 25 (మనం న్యూస్):**
నేడు ప్రజాప్రతినిధుల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో 4 లక్షల మొక్క టాప్లు నాటే కార్యక్రమం పక్కా ప్రణాళికతో పండుగ వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాడు జిల్లాలోని 421 గ్రామ పంచాయితీలు, 104 మున్సిపల్ వార్డులలో 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు మండలాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్న సందర్భంగా జిల్లాకు కేటాయించిన 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయితీ, మున్సిపల్ వార్డులో 750 మొక్కలు నాటాలని, అందుకు సంబంధించిన గుంతలు శు క్రవారం రోజు సాయంత్రం లోగా తీయించి, నీటి ట్యాంకర్లతో సిద్ధంగా వుండాలని, మొక్కలు నాటేందుకు కావలసిన ఎరువులు, సుతిలి, ట్రీ గార్డులు, తదితర ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, నర్సరీల ద్వారా మొక్కలు ఇంకా తీసుకెళ్లని చోట సాయంత్రం లోగా మొక్కలు షిఫ్ట్ చేసుకొని సిద్ధంగా వుండాలని ఆదేశించారు. ఇన్ఛార్జ్ అధికారులు మొక్కలు నాటే లొకేషన్లలో అన్ని ఏర్పాట్లను పరిశీలించి సిద్ధంగా వున్నట్లు నివేదిక పంపాలని తెలిపారు. మొక్కలు నాటే సమయంలో మొక్కల బ్యాగ్ నుండి మట్టి బయట పడకుండా గుంతలోనే పడేలా చూడాలని, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఫోటో కవరేజీ, డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. గ్యాప్ లు ఉన్నచోట మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో పాల్గొనడం మన అందరి బాధ్యత అని, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు హరితహారం కమిటీ సభ్యులను, స్వయం సహాయక, మెప్మా సంఘాల మహిళలను, అంగన్వాడీ, ఆశా తదితర సిబ్బందిని, స్పెషల్ ఆఫీసర్లు తమ శాఖల సిబ్బందిని సంబంధిత లోకేషన్లలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేపు మొక్కలు నాటిన అనంతరం మధ్యాహ్నం 1.30 గంటల లోపు సంబంధిత వివరాలతో రిపోర్టు సమర్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మండల స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, డిపిఎంలు, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన కలెక్టర్



**సూర్యాపేట**
**ఆగస్టు 25 మనం ప్రతినిధి:**
ప్రభుత్వ పాఠశాలలో పంతుళ్లు, విద్యార్థులకు సిలబస్తో పాటు అన్ని అంశాలతో కాంపిటేటివ్ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పోటీ తత్వాన్ని పెంచాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, యూత్ ఫర్సేవా ఆధ్వర్యంలో జిల్లాలోని సర్కార్ పాఠశాలలోని విద్యార్థులకు నేషనల్ మిన్స్కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) స్టడీ మెటీరియల్ను అందజేయడం కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... టిపియుఎస్ సంఘం ఉపాధ్యాయులు హ క్కుల కోసమే కాకుండా విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడటం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పర్వతం సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి యామ రమేష్, నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి బ్రహ్మచారి, తిరుమలేష్, రవికూమార్, సాయికూమార్, నవీన్, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్‌సిమెంట్స్ ఆధ్వర్యంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



**పాలకీడు,ఆగస్టు25,మనంన్యూస్:** మండల పరిధిలోని మహంకాళి గూడెం గ్రామంలో నిరంతరం ప్రజా ఉపయోగ కార్యక్రమాలతో అందిరి ఆదరణను పొందిన ప్రఖ్యాత డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం వారి సహకారంతో సమీప గ్రామం అయిన మహంకాళిగూడెం గ్రామంలో మరిన్ని సౌకర్యాల రూపకల్పన చేయుటకు రూ. 40లక్షలతో గ్రామంలో సీసీరోడ్లు, మరుగుదొడ్లు, డ్రైనేజీ కాల్వలు, స్కూల్ రిపేర్లు మొదలగు ప్రజా ఉపయోగ సౌకర్యాల రూపకల్పన పనులకు డెక్కన్‌సిమెంట్స్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రాజు, ఛీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వర్‌రావులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, సర్పంచ్ శ్వేత విజయ్, ఉపసర్పంచ్ శోభరాణి దాసు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దర్గారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయరెడ్డి, వార్డుమెంబర్లు నారాయణ, మరియమ్మ, ప్రసాద్, మరియదాసు, ప్రేమ్‌కుమార్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## డిటిఓ, డిడబ్ల్యూఓ కార్యాలయాలు ప్రారంభం

**సూర్యాపేట**
**ఆగస్టు 25 మనం ప్రతినిధి:**
జిల్లాలో ఇటివల ముఖ్యమంత్రిచే ప్రారంభించిన నూతన కలెక్టరేట్‌లో శుక్రవారం డిటిఓ(డిస్ట్రిక్ట్ ట్రెజరరీ), డీడబ్ల్యూఓ(డిస్ట్రిక్ట్ వెల్ఫేర్) కార్యాలయాలను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డీటీఓ రవికూమార్, డిబ్ల్యూఓ జ్యోతిపద్మను తమ చాంబర్ జి–6, జి–1, జి– 12 గదులను కేటాయించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పరిపాల సౌలభ్యంలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి సమీకృత భవనాలలో అన్ని శాఖల ద్వారా మెరుగైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని నూతన కలెక్టరేట్ భవనంలోని ఆయా శాఖలను అధికారులకు కేటాయించిన గదులలో మారాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధనపు



కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఏటిఓ శ్రీనివాసరావు, అనిల్‌కూమార్, ఎస్‌టిఓలు, సిడిపిఓలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమిత స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలు కూల్చివేసిన మున్సిపల్ యంత్రాంగం..!

**– తమ స్థలాన్ని ఓ ఏఎస్ఐ అక్రమించినట్లు ఆర్మీ దంపతులు ఆయా శాఖల అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు..!**
**– కూల్చివేత వేళ మున్సిపల్ ఆఫీసర్ల పై ఓ సీఐ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం..!**





**మిర్యాలగూడ ఆగష్టు 25 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ లోని సంతోష్ నగర్ లో ఆక్రమిత స్థలంలో ఓ ఏఎస్ఐ నిర్మించిన అక్రమ కట్టడాలను ఈ నెల 23వ తేదీన మున్సిపల్ అధికార యంత్రాంగం పర్యవేక్షణలో కూల్చి వేశారు. అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇక్కడి సంతోష్ నగర్ లోని సర్వే నెంబర్ 874/1 మేక జమున పేరిట 160 గజాల ఇంటి స్థలం ఉంది. తమకు వారసత్వంగా వచ్చిన ఈ భూమిని ఈ స్థలం పక్కనే నివాసం ఉంటున్న ఏఎస్ఐ ప్రభాకర్ ఆక్రమించి అక్రమంగా గోడను, రెండు రేకుల గదులను రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్మించారన్నారు. ఇదే విషయమై ఆర్మీ దంపతులు మేక రవి కిరణ్, జమున లు అంతకు ముందు ఉన్న ఖాళీ స్థలం, అక్రమ కట్టడాల నిర్మించిన ఆధారాలతో పాటు వారి భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులతో సహా మున్సిపల్, కలెక్టర్, పోలీస్ అధికారులకు ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అతని భార్య కార్ల శైలజ, కుమారుడు నందిపాటి ప్రణవ్ చరణ్ పై ఫిర్యాదు చేయగా కేసు నమోదైందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ స్థలం మేక జమునదే అని గుర్తించిన మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేశారు. అయితే ఈ కూల్చి వేత ప్రక్రియను చేపడుతున్న మున్సిపల్ అధికారులకు హైద్రాబాద్ సిటీ పరిధిలో విధులు నిర్వర్తించే ఓ సీఐ కి మధ్య కూల్చివేత విషయమై వాగ్వివాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఏదైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మా విధులకు అడ్డు రావద్దని సదరు సిఐ కి స్థానిక మున్సిపల్ అధికారులు వెల్లడించడం చర్చ నీయాంశమైంది.

# బిఆర్ఎస్ పార్టీకి వలసల జోరు

**"కాంగ్రెస్ పార్టీకి షాక్""**
**కాంగ్రెస్ పార్టీ ధైర్యపురి సర్పంచ్ బాల్ సింగ్ తోపాటు 50మంది చేరిక**
**-కేసీఆరే దేశానికి శ్రీరామరక్ష**
**-కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ కి బలం**
**-దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**చింతపల్లి ఆగస్టు 25(మనం న్యూస్):** బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం లిధైర్యపురి సర్పంచ్ బాల్ సింగ్లి,5వ వార్డు సభ్యులు %వాఖ%. బురన్,7వ వార్డు సభ్యులు వెంకటయ్య తోపాటు 50మంది దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ ఎస్లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు రైతు బంధు విద్య సాగర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,సర్పంచ్ల పోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,దండెకార్ ప్రసాద్,అరేకంటి చంద్రయ్య,మాజీ సర్పంచ్ బిచ్య నాయక్,చందర్ నాయక్,తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేసిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, ఆగస్ట్ 25(మనం న్యూస్ ):**
చిట్యాల పట్టణంలోని 8వ వర్డుకి చెందిన కుక్కల మోహన్ తమ్ముడు కుక్కల కిరణ్ అనారోగ్యరీత్యా మరణించడం జరిగింది. వారి పార్థివ దేవాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి.



## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శి



**త్రిపురారం, ఆగస్టు 25 మనం న్యూస్:** లికంప సాగర్ గ్రామం లో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు కట్టించకుండా రోడ్లమీదకి నీరు వస్తున్న పట్టించుకోకుండా ఉంటున్నారు ఈ విషయం గురించి గ్రామ ప్రభుత్వ అధికారి అయిన కార్యదర్శి గారికి ఒక సంవత్సర కాలం నుండి చెప్పడం జరుగుతుంది అయినా ఆ డ్రైనేజ్ కాలువ కట్టించడం లేదు కాలువ పూడిక తీయించడం ఆ మురికి నీరు రోడ్డు వెంట పారుతుంటే గ్రామ ప్రజలు నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం గురించి గ్రామ కార్యదర్శి కి ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తడం లేదు గ్రామ సమస్యలు ఏదైనా ఉంటే కార్యదర్శి దృష్టికి తీసుకెళ్దామంటే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తడం లేదు అలాగే ఎస్సీ కాలనీలో చేతి పంపు పనిచేయడం లేదు ఈ విషయం గురించి మూడు నెలలుగా చెబుతున్న పట్టించుకోవడం లేదు మా కంపసాగర్ గ్రామపంచాయతీకి నిధులు రావడం లేదా లేకపోతే కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేస్తున్నారా ఇట్టి విషయం గురించి మండలాధికారైన ఎంపీడీవో కార్యదర్శి మీద తగిన చర్యలు తీసుకోవాల్సిన కోరుతున్నాము.

## ఆర్థిక సహాయం



**త్రిపురారం, ఆగస్టు 25 మనం న్యూస్ :** నేడు దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేకల వెంకట్ యర్రమల్ల కాంతమ్మ గారి కుమార్తే, గండమల్ల వెంకటమ్మ గారికీ ఆరోగ్యంపరంగా ఇబ్బందులు ఉన్నాయి అని వారి కుమారుడు సందీప్ ద్వారా తెలుసుకుని హాస్పిటల్ కు వెళ్ళి వారి అమ్మగారిని పరామర్శించి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి ఆగస్టు 25 (మనం న్యూస్):**
మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని వేంకటేశ్వర నగర(మాల్) ఈద్గా ప్రహరీ నిర్మాణం ఏర్పాటు చేయడానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని శుక్రవారం ఎమ్మెల్యే హామీఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, టిఆర్ఎస్ యువజన నాయకుడు బాదేపల్లి పులిరాజు గౌడ్, అజీమ్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లను, నిరుద్యోగ భృతి చెల్లించాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్రావు**

**భువనగిరి, ఆగస్టు 25 (మనం న్యూస్):** పేద ప్రజలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్రావు డిమాండ్ చేశారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే చంద్రు లమాని పాల్గొన్నారు. బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ శ్యాంసుందర్రావు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సింగన్న గూడెంలోని డబుల్ బెడ్ రూంలు ఇండ్లు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, అర్హులైన బీసీలకు బిసిబందు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా జాప్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిజెపి ధర్నా నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఈ కార్యక్రమంలో కాసం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, దాసరి మల్లేష్, హరి శంకర్ గౌడ్, వట్టపల్లి శ్రీనివాస్, సి ఎన్ రెడ్డి, ఐల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు ఉమా శంకర్, మాయ దశరథ, ప్రధాన కార్యదర్శులు నర్ల నర్సింగ్ రావు, రావుల నరేందర్, మొగిలి యాహో, సుర్వి లావణ్య, డీఎల్ఎం గౌడ్, నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతల దరఖాస్తులు..!

**మిర్యాలగూడ ఆగస్టు 25 (మనం న్యూస్)** :మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ కు చేరుకుని ఇక్కడి అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా అప్లికేషన్లు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న వారిలో అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, జిల్లా ఎంపీటీసీల ఫోరం జనరల్ సెక్రటరీ బెజ్జం సాయి, జిల్లా జనరల్ సెక్రెటరీలు చిలుకూరి బాలు, కుర్ర నాగు నాయక్ పుట్టల కృపయ్య , కౌన్సిలర్ జానిపాష ,



# ఒంటరి మహిళలే టార్గెట్ ..

**– ఈ ఘరానా ఘనుడి ప్రవృత్తి**
**– మోసాల్లో ఆరితేరిన ఘనుడు**
**– ఒంటరి మహిళలను లోపరుచుకొని నగదు**
**– నగలతో జల్సాలే ఇతని హాబి**

**నల్గొండ టౌన్ – ఆగస్టు 25 (మనం న్యూస్):** తెలిసిన ఒంటరి మహిళలను గుర్తించి అపహరించి లోబరుచుకొని వరి వద్ద నగదు తో పాటు జల్సాలు చేస్తూ తిరుగుతున్నాడు ఓ టక్కరి మోసగాడు చేసేది గాంభీరం, ప్రవృత్తి మాత్రం మోసం చేయడం.... ఒంటరి మహిళలే అతని టార్గెట్ అతను హైదరాబాద్ లోని ఓ అద్దె ఇంటిను అడ్డంగా ఏర్పరుచుకుని ఒంటరి మహిళల వివరాలు సేకరించి వల విసురుతాడు. డబ్బులు గుంజుతాడు ఆపైగా దీనికి అతను ఎంచుకున్న మార్గం మాత్రం వినూత్నంగా... పెళ్లయి ఏదో కారణం తో కాపురం విచ్చిన్నమై, లేదా వేరుగా ఉంటున్న ఒంటరి మహిళలలే ఇతను వల పన్నుతాడు. ఆ పైగా నేను ఫలానా అంటూ పరిచయం చేసుకుంటాడు తరుచుగా వస్తూ పోతూ మంచితనం కనబరిచి, వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని శారీరక వాంఛను తీర్చుకుంటాడు అంతటితో ఆగకుండా బ్లాక్ మెయిలింగ్ ఇలా ఈజీగా డబ్బుల కోసం రక్తానికి మరిగిన పులిలా ఈ తరహా మోసాలను కొనసాగిస్తూ అనేక నేర పూరిత మోసాలకు పాల్పడ్డాడు. పాపం పండి ఆ మహిళల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు కటకటాల పాలయ్యాడు. ఎల్బీనగర్ పిఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 157/2022 లో శిక్షణ కింద కేసు నమోదు అయింది. దీంతోపాటు అదే పీఎస్లో మరో ఎఫ్ఐఆర్ కేసు నెంబర్ 1399/2022 లోను పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. అంతటితో ఆగకుండా మరో కేసు ఉప్పల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెంబర్ 658/2022 , మరో ఎఫ్ఐఆర్ నెంబర్ 680/2022 లో పలు సెక్షన్ కింద మళ్ళీ కేసు నమోదు అయింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ఐఆర్ నెంబర్ 977/2022 పలు రకాల సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెంబర్ 28/2023, మరో ఎఫ్ఐఆర్ నెంబర్ 76/2023 లో పలు రకాల సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. మళ్లీ మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు ఓ మహిళ కేసు విషయంలో 78/2023 లో పలు సెక్షన్ కింద మల్లి కేసు నమోదు అయింది.

**పలు కేసులపై జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై విడుదలై నా... మారని బుద్ధి.**

ఎన్ని కేసులు పెట్టి నా,జైలు పాలైన మోసగాడికి బుద్ధి రాలేదు ఇదే అనువుగా ఇంకా పలు రకాల మోసాల పాల్పడుతున్నాడు. వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా మునుగోడు మండలం పులిపిలుపుల గ్రామానికి చెందిన బొలుగూరి నరసింహ అదే గ్రామానికి చెందిన పలువురు మహిళలను మాయమాటలతో లోపర్చుకొని మహిళల వద్ద డబ్బులు తీసుకుంటూ గత నాలుగు సంవత్సరాలుగా పలు మోసపూరిత నేరాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఇతనిపై పలు పోలీస్ స్టేషన్లలో పలు విధాల సెక్షన్లతో ఇతనిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయ్యాయి. ఇటీవల కాలంలోనే ఓ కేసు విషయంపై జైలుకు వెళ్లి వచ్చి బెయిల్ పై విడుదలై మళ్లీ పలు మోసాలను మొదలుపెట్టాడు. పలు రకాల నేరాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈనెల 23న అదే గ్రామానికి చెందిన ఓ మహిళ బాధితురాలి తండ్రి గోలి నరసింహ తన కూతురికి జరిగిన అన్యాయంపై చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన గోలీ నరసింహ మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తి నేర, మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న సందర్భంగా ఇతనిపై పీడియాక్రి కేసు నమోదు చేసి మళ్లీ జైలుకు పంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. తన కూతురుకు జరిగిన అన్యాయంపై నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఆడ కూతురు ఇలాంటి సంఘటన జరగకుండా ఉండాలంటే ఇతనిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే గ్రామానికి చెందిన మరో మహిళ తల్లికాయితి లక్ష్మమ్మ కూడా తన కూతురు జరిగిన అన్యాయంపై స్పందించారు. ఇలాంటి మోసపూరిత వ్యక్తులపై జీవిత కాలం శిక్ష విధించాలని కన్నీరు మున్నీరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, ఆగస్టు 25 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వలిగొండ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. గాంధీభవన్లో శుక్రవారం దరఖాస్తు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపిటిసి సోమ రామరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేశ, కొడితల కరుణాకర్, బండారు మైపాల్ రెడ్డి, కసిర బోయిన మచ్చ గిరి, చిలుమల మల్లారెడ్డి, జిల్లా నరేందర్, పిశాటి సత్తిరెడ్డి, వాకిటి శరత్, పవన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తనందికొండ లో ఉచిత పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిభిరం



**అడవిదేవులపల్లి, ఆగస్టు 25, (మనం న్యూస్ ):** మండల పరిధిలో ని కొత్త నంది కొండ గ్రామములో పశుగణాభివృద్ధి సంస్థ (డివిఎల్ డి ఏ ) ఆద్వర్యంలో శుక్రవారం ఉచిత గోపాల మిత్ర పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిభిరంను నిర్వహించినారు. పశువైద్యాధికారులు ఈ శిభిరంలో పశువులకు గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స అందించారు. ఆవులకు మరియు గేదెలకు గర్భ కోశవ్యాధుల నివారణ, వైద్యం, నట్టల నివారణ మందులు త్రాగించారు. ఈ కార్య క్రమంలో 59 పశువులకు చికిత్స అందించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావత్ బాలు. మండల పశువైద్యాధికారి. %ణతీ. వీ%. పరశరాములు గారు. వెటర్నరీ %ఋూ% రామకోటి, సూపర్ వైజర్ శివారెడ్డి. గోపాలమిత్రలు, దేవీసింగ్, ప్రభాకర్, రాంబాబు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ను సన్మానించిన పుల్లెంల సతీష్



**మాడుగులపల్లి ఆగస్టు 25 ( మనం న్యూస్ ):** మాడుగుల పల్లి మండల కేంద్రం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో జమీరుద్దీన్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంలో పాతకోటి అరుణ్ రంజిత్ కోడూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు

- ఊరు వాడ ఏకమై పట్టిన పబ్బతి
- తండోపతండాలుగా తరలి వచ్చిన జనం
- ఛాయాసోమేశ్వరాలయంలోవేదపండితులతో ఆయుష్య హోమం
- విరివిగా నోట్ బుక్ లు,పెన్సిళ్లు,పెన్నుల బహుకరణ
- అభిమాన నేత ఆరోగ్యంగా ఉండాలి అంటూ సర్వమత ప్రార్థనలు
- మళ్ళీ కంచర్లే యం ఎల్ ఏ అంటూ నినాదాలుబాంబుల మోతలు, డి జే సౌండ్లు
- అభిమానులు, అధికారులు,



**నల్గొండ - ఆగస్టు 25( మనం ప్రతినిధి ) :** నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో ఈ ఉదయం వేదపండితులు ఆయుష్య హోమం నిర్వహించారు.పుట్టిన రోజు వేడుకలకు హాజరుకాగోరు అభిమానులు పూల భోకెలు,పూల దండలకు బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు,పెన్సిళ్లు,పెన్నులు తేవాలంటూ భూపాల్ రెడ్డి అభిమానులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. అందుకు అనుగుణంగా భూపాల్ రెడ్డి స్వగ్రామానికి చెందిన దండెంపల్లి శంకర్ గౌడ్ తో మొదలైన నోట్ పుస్తకాల పంపిణీ, పెన్నులు, పెన్సిళ్ల బహుకరణ సాయంత్రం వరకు ఆసాంతం కొనసాగింది.నియోజకవర్గ వ్యాప్తంగా ఊరు వాడ ఏకమై అభిమాన నేతకు పబ్బతి పట్టారు ఎక్కడి కక్కడే కేక్ ల కటింగ్ లు,ఫ్లెక్సీల ఏర్పాట్లు,బాణా సంచా కాలుస్తూ ఊరేగింపులు తీయగా తండోపతండాలుగా నల్లగొండ లోని కంచర్ల భూపాల్ రెడ్డి నివాస గృహానికి తరలి వచ్చిన అభిమానులు సర్వమత ప్రార్థనలు నిర్వహించి అభిమాన నేతను దీవించారు.జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు , గ్రంథాలయ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి,నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బ గోని రమేష్... సీనియర్ నాయకులు బోయపల్లి కృష్ణా రెడ్డి,సుంకరి మల్లేష్ గౌడ్ కటికం సత్తయ్య గౌడ్... మాలే శరణ్య రెడ్డి.. ఎంపీపీలో కరీం పాషా నాగులవంచ విజయలక్ష్మి లింగారావు.. పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు... మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి అయితగుని యాదయ్య పల్ రెడ్డి రవీందర్ రెడ్డి... అభిమన్యు శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు ఎంపీటీసీ లు సర్పంచ్ లు.. సింగిల్ విండో చైర్మన్ లు...అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండకు ఐటి హబ్ రావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం

**- నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్గొండ ఆగస్టు 25 (మనం న్యూస్ ) :** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఐటీ హబ్ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ 18 నెలల్లో నల్గొండ పట్టణంలో ఐటి టవర్ ను పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. ఇక్కడి వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి 1800 కంపెనీల వారు ముందుకు వస్తున్నారు. వచ్చేనెల రెండో వారంలో ఇక్కడ ఐటి హక్కును ప్రారంభించడానికి సీఎం కేసీఆర్ లేక రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ రోజు పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో జాబ్ మేళా ఏర్పాటు చేశారు కావున ఉమ్మడి జిల్లాకు సంబంధించిన సంబంధించిన యువతి యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఉద్యోగ అవకాశాలు పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కర్ణన్, మున్సిపల్ చెర్మన్ మందడి సైదిరెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు శ్రీకాంత్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

**మిర్యాలగూడ ఆగష్టు 25 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం హైద్రాబాద్ లోని గాంధీభవన్లో తన అనుచరులతో కలిసి దరఖాస్తును అందజేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు సీటు కేటాయిస్తే గెలుపొందుతానని అన్నారు. గత 25 సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ అనేక రాజకీయ పదవులతో పాటు ఎంపీపీగా , జడ్పిటిసిగా పనిచేశానని తెలిపారు. డిసిసి అధ్యక్షునిగా కొనసాగుతున్న తనకు మిర్యాలగూడ నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే ప్రజా గొంతుకనై నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## పల్లెర్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు..

**మూడోసారి సునీతా మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాలని మొక్కులు చెల్లించిన నాయకులు...**



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 25 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మరోమారు ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటిచడంతో పల్లెర్ల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడిబండ దగ్గర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ సునీతా మహేందర్ రెడ్డిని మరోసారి గెలిపించి ఆమెకు మంత్రి పదవి రావాలని కోరారు. సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ, రైతుబంధు, పేదలకు దళిత బంధు, గృహలక్ష్మీ, రైతుబీమా, బీసీబంధు, మైనార్టీబంధు, వంటి పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, బిఅరెస్ పార్టీ మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి శ్రీనివాస్, కె సురేందర్, ప్రసన్న, రామనర్సు, వెంకటరెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీను, కొమ్మురాజు, శేఖర్, మత్యగిరి, మల్లేష్, నవీన్, శశి, జానీ, అజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా రచ్చ శ్రీనివాస్



**యాదగిరిగుట్ట, ఆగస్టు 25 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి యాదగిరిగుట్టకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు రచ్చ శ్రీనివాస్ ను భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా నియమించడం జరిగింది. రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుండే ఆర్ఎస్ఎస్ కు ఆకర్షితుడైనానని స్వయం సేవక్ గా పనిచేసి,బిజెపి పట్టణ అధ్యక్షునిగా,మండల ప్రధాన కార్యదర్శి గా మండల అధ్యక్షునిగా 2సార్లు, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీకి ఎనలేని సేవలు చేసినారు. స్టేట్ ఎన్జీవో సెల్ మెంబర్ గా యాదగిరి గుట్ట మండల ఇంఛార్జి గా పనిచేసినారు. రచ్చ శ్రీనివాస్ బిజెపి సేవల ను గుర్తించిన కిషన్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా జరిగింద నియమించడం జరిగిందన్నారు. ఇంత గుర్తింపు రావడానికి సహకరించిన జిల్లా అద్యక్షులు పివి శ్యామ్ సుందర్,కాసం వెంకటేశ్, దాసరి మల్లేశం కు సహకరించిన పెద్దలకు ధన్యవాదములు తెలిపారు.

## మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ చైతన్య యాత్ర



**చండూరు -ఆగస్టు 25( మన న్యూస్ ):** చండూరు మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చలమల కృష్ణ రెడ్డి చండూరులో భారీ రోడ్ షో నిర్వహిస్తూ చౌరస్తాలో మాట్లాడడం జరిగింది. గృహలక్ష్మి పథకం బోగస్ పథకం అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షలకు ఎటువంటి శత్రువులు లేకుండా రుణమాఫీ చేస్తామని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.రైతుబంధు ఎకరానికి 15000. భూమి లేని నిరుపేదలకు 12000 రూపాయలు. సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామని, ఎరువుల ధరలు పెంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తినమని దొంగలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిండు. మాయమాటలతో మన ముందుకు వస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు, చెప్పే దానికి చేసే దానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. మన బిడ్డ చదువుకున్నప్పుడు అతడు ప్రయోజకుడు అవుతాడని తెలంగాణలో ఇచ్చే బర్ల, గొర్ల స్కీములకు బర్ల కాసుకొని గొర్ల కాసుకొని బతకడం అనడం ఇంతవరకు న్యాయం మీరే ఆలోచించండి. కాంగ్రెస్ పార్టీని ఆదరించండి. కాంగ్రెస్ పార్టీని దీవించండి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుంది అదేవిధంగా మునుగోడు లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల పార్టీ అధ్యక్షులు కోడి గిరి బాబు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం



**గుండాల,** ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు పెన్షన్ పెంపు పై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని మాసాను పెల్లి గ్రామంలో వికలాంగుల సంఘం గ్రామ అధ్యక్షుడు ఆలకుంట్ల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలిపెద్ది వెంకటరెడ్డి పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్ రెడ్డి మద్దుల బాల్రెడ్డి గోపాల్ దాస్ స్వామి నరేష్ పంగ జనార్దన్ రెడ్డి యాదగిరి దేవా యాదవ రెడ్డి కృష్ణారెడ్డి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**వేములపల్లి ఆగస్టు25( మనం న్యూస్):** మండలంలోని మొల్కపట్నం గ్రామంలో శుక్రవారందివ్యాంగులు కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల పింఛన్ రూ.3,016 నుంచి రూ.4,016కు పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా తొమ్మిదేండ్ల కాలంలో దివ్యాంగుల పింఛన్ల కోసం రూ.10 వేల కోట్ల ఖర్చుచేసిన మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు కారింగుల నాగరాజు ,భారీ నాగరాజు జేరిపోతుల నాగేందర్, వడ్డగాని సైదులు ,దాసరి లింగయ్య, కొమ్మనబోయిన లింగయ్య, వల్లమల్ల శేఖర్, రాచూరి రాణి, యాలగబోయిన నాగమణి, పాలకూరి సాయికుమార్, భారీ గంగమ్మ, సోమనబోయిన లింగమ్మ, బొమ్మ గాని సైదులు, కొలిపాక ఇందిరమ్మ వార్డు నెంబర్ కానుగు రాములు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఇండ్లు ఇచ్చేంతవరకు బిజేపి పోరాడుతుంది

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 25 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గంలో నిరుపేదలైన అర్హులందరికి రెండుపడకల గదుల ఇండ్లు ఇచ్చేంతవరకు బిజేపి పోరాటం చేస్తుందని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు అన్నారు. శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల, అర్హులైన లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత 9 ఏండ్లుగా మంత్రి పాలనలో కనీసం 900 ఇండ్లను కూడా పంపిణి చేయలేక పోయాడని, ఆయన దత్తత గ్రామమైన ఏపూర్, చీదేళ్ల, పట్టణంలోని ఇందిరమ్మ ఫేజ్ త్రీలో సైతం ఇండ్లను ఎందుకు పంపిణి చేయాలేదని ప్రశ్నించారు. పేట మండల పరిధిలోని కేసారం గ్రామంలో ఏడు



సంవత్సరాలుగా నాసిరకంతో, నాణ్యతలేని ఇండ్ల నిర్మాణం చేపడుతూ అవినీతి సోమ్మును కూడబెడుతున్నాడని, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి రాజకీయ లబ్ధికోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని మంత్రి చూస్తున్నారని విమర్శించారు. ముట్టడి చేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సలిగంటి వీరేంద్ర, పల్స మల్సూర్, మీర్ అక్బర్, శివ, పాల్గోన్నారు.

# తెలంగాణ ప్రజలకు అండగా కేసిఆర్

**తుంగతుర్తి ఆగస్టు 25 మనం న్యూస్:** తెలంగాణ ప్రజలందరికి ముఖ్యమంత్రి కేసిఆర్ శ్రీరామరక్ష అని ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని స్థానిక ఎమ్మెల్యే గాదరికిషోర్‌కూమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అధనపు గదుల నిర్మాణం కోసం రూ. 48 లక్షల వ్యయంతో శంకుస్థాపన చే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మిషన్ కాకతీయ, భగీరథ, రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. జిల్లాలలోని వికలాంగుల సమస్యలను తెలుసుకుని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వికలాంగుల శ్రేయస్సు కోసం రూ. 2కోట్ల విలువగల నూతన భవనాన్ని నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సెగ్మెంట్‌లో సాగు, త్రాగు కోసం ఇంటింటికి నీళ్లు అందించా మని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాల రాకతో చెరువులు కుంటలు నిండి పోయి గ్రామాలు సస్యశ్యామ లం అయ్యాయని, దీంతో రైతులంతా సుఖంగా ఉన్నారని పేర్కోన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులు దృఢకల్పనతో బిఆర్ఎస్‌కు ఓటు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్, బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డీనేటర్ కల్లెట్ల పల్లి



శోభన్‌బాబు, ఎంపిపి కవిత, నాయకులు శ్రీశైలం యాదవ్, సైదులు, రజాక్, సీతయ్య, లతారెడ్డి, దామోదర్‌రెడ్డి, రామ చంద్రరెడ్డి, యాదగిరి గౌడ్, సృజన, రవి కూమార్, పిడి కిరణ్, ఎంపిడిఓ బీం సింగ్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

**తుంగతుర్తి, ఆగస్టు25(మనం న్యూస్):**
రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. వారు అడగకుండానే రూ. 3016/- ఉన్న పింఛను రూ. 4016/- పెంచిన మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో తుంగతుర్తి, అర్వపల్లి, నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన దివ్యాంగులకు ఆసరా ఫించన్లతో అవ్వలకు కొడుకులా, కళ్యాణలక్ష్మి పథకంతో యువతులకు మేనామామలా సీఎం కేసీఆర్ కేసీఆర్ ఆదుకుంటున్నారన్నారు. ఒక వైపు సంక్షేమ మరొక వైపు అభివృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని కొనియాడారు.



సీఎం కేసీఆర్ మూడోసారి హాట్రిక్ సీఎం కావడం కోసం తమను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, డీసీసీబి డైరెక్టర్ సైదులు, జిల్లా రైతు సంఘం నాయకులు రజాక్, స్థానిక ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం, డీఆర్‌డీఏ పీడి కిరణ్‌కుమార్, ఎంపీడీవో భీమ్‌సింగ్, ఎమ్మార్వో యాదగిరిరెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బరిలో పిల్లుట్ల రఘు

**హుజూర్‌నగర్,ఆగస్టు25,మనంన్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ కోసం శుక్రవారం గాంధీభవన్‌లో ప్రముఖ సామాజిక వేత్త ఓజో ఫౌండేషన్ అధినేత పిల్లుట్ల రఘు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత కొంతకాలంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక సేవలందిస్తున్నారని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బడుగుల విప్లవ కెరటం పిల్లుట్ల రఘుకు కాంగ్రెస్ పార్టీ ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి



**గరిడేపల్లి,ఆగస్టు25,మనంన్యూస్:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, రాణిగూడం సర్పంచ్ దోసపాటి భిక్షం, కుక్కునూరు అంజయ్య, బండారు రాములు, నరసయ్య, బాలకృష్ణలు పాల్గొన్నారు.

## ఆదివరాహ లక్ష్మీనృసింహ దేవాలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు

**హుజూర్‌నగర్, ఆగస్టు25, మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు విశేషంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, సేవాకాలం, ఆరగింపు, మంగళశాసనము, అమ్మవారికి



పంచామృత అభిషేకం, సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వహాణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆయల చైర్మన్ గుండు సైదులు, ధర్మకర్త సురభి కుశేలు, కామిశెట్టి స్వామి, యరగాని భిక్షం, గువ్వల అయోధ్య, పూర్ణ, మల్లిఖార్జున్, శ్రీనివాస్, ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు, మనోహరచార్యులు, ఆలయసిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్, రమేష్, గోపాలకృష్ణ, కోటేశ్వర్‌రావు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు25 (మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని భరద్వాజ ఆశ్రమంలో వరలక్ష్మివ్రతం , కొమ్మాల గ్రామ శ్రీవేణుగోపా లస్వామి



దేవాలయంలో సాముహిక వరలక్ష్మి వ్రతం జరిగింది. ఈసందర్బంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాంబాబు అయ్యగారు, పవన్, వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యుద్ధబేరి సభకు తరలిన యాదవులు

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు25(మనం న్యూస్):** హైదరాబాద్‌లో జరుగు తున్న యాదవ యుద్ధభేరి సభకు జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల నుంచి యాదవ సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్



వల్లాల రమేష్‌యాదవ్, పులిచర్ల శ్రీరాములు, బింగి కృష్ణమూర్తి, లింగమల్లు, మధుకర్, ఆంజనేయులు, మల్లేష్, నరేష్, సత్యనారాయణ, వెంకటేష్, ఆజాద్, నర్సయ్య, సోమలింగం, అర్వపల్లి పాల్గొన్నారు.

# మైనార్టీలకు 100% సబ్సిడీతో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగస్టు 25 మనం న్యూస్ :** మైనార్టీల ను కడుపులో పెట్టుకొని చూసే కునే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీలకు మంజూరైన లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ముస్లింలు విద్య పరంగా సామాజిక ఆత్మగౌరవంతో బతికే విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ముస్లిం పిల్లలు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య చదివేందుకు మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి వసతి తో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారు ఇండ్లకే పరిమితమైన ముస్లిం ఆడపిల్లలు నేడు ఇంజనీరింగ్ మెడిసిన్ వంటి ఉన్నత విద్యలు అభ్యసిస్తున్నారు.మైనార్టీ ల విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.చదువు సంధ్యలకు దూరమై పలు వృత్తుల్లో ఉన్న ముస్లిం యువకులు నేడు ఉన్నత విద్యల అభ్యసిస్తూ ఆత్మగౌరవంతో బతుకుతున్నారని ఉపాధికి అనేక పథకాలను అమలు చేస్తూ వారి జీవన పరిస్థితుల్లో మార్పులు తెచ్చామన్నారు సంక్షేమం కోసం మసీదుల నిర్మాణానికి షాదీ ఖానాల నిర్మాణానికి,ఖబరాస్తా న్ ల నిర్మాణానికి వేల రూపాయల బడ్జెట్ మంజూరు చేశారన్నారు.మసీదుల్లో మౌజన్ లకు,ఇమామ్లకు గౌర వేత నం ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపా మన్నారు.రంజాన్ పండుగ పేద వాళ్ళు సంతోషం గా చేసుకోడానికి దుస్తులు,ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశామన్నారు.మైనార్టీలకు లక్షరూపా యలు మైనార్టీ బంధు ప్రకటించి వారి కి జీవనోపాధి కల్పిస్తూ న్నా మన్నారు.మైనారిటీ లకు తాను అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ శంకర్,నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మైనార్టీ నాయకులు నయీమ్,నిజాం ,లాల్ మహ్మద్,జలీల్ అహ్మద్,కౌన్సిలర్లు ఖాజా మొయినుద్దీన్,షఫీ ,కల్లూరి పద్మజ,కందుల చంద్రశేఖర్,సాదిక్,వంటిపులి రమా శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ రహీం,మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్స్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచులు,ఎంపీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు నాయకులు,యువత అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బొడ్డు శ్రావణి-నాగరాజు గౌడ్



**మునుగోడు ఆగస్టు 25 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని కనకదుర్గ దేవి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం శుక్రవారం రోజున బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా....

### నియోజకవర్గ కాంగ్రెస్ నేత తూడి మేఘ రెడ్డి



**గోపాల్ పేట ఆగస్టు 25 మనం న్యూస్) :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వనపర్తి ని అభివృద్ధిచేసి చూపిస్తానని కాంగ్రెస్ నేత తూడి మేఘ రెడ్డి అన్నారు. ఉమ్మడి మండలంలోని గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు మండలంలోని ఏదుట్ల రేవల్లి మండలంలోని తలుసుర్ గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు రేవంత్ రెడ్డి హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మరుక్షణమే రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై తొలి సంతకం చేస్తామన్నారు ఇండ్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయలకే సిలిండర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రైతులకు 15 వేల రూపాయల రైతుబంధు మరెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు రైతుల కష్టాలు పట్టించుకోని కేసీఆర్ ఆయన టిఆర్ఎస్ పార్టీ బొంద పెట్టడం ఖాయమని అన్నారు కాంగ్రెస్ హయాంలో తలుపునూరుకు గ్రామానికి 350 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో ఒక్క డబల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేశారా అని ప్రశ్నించారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయం అని నాగర్ కర్నూల్ లో జిల్లా లో తలుపునూరు గ్రామాన్ని కలిపి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి. సతశిలారెడ్డి కోటయ్య . ఆంజనేయులు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్

**నకిరేకల్, ఆగస్టు 25,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని మంగలపల్లి గ్రామానికి చెందిన వడ్డేబోయిన నాగయ్య సతీమణి ఉషా ఇటీవలే అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, తక్షణ ఖర్చుల నిమిత్తం 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి,అనంతరం ఇటీవలే మరణించిన ఎరుకల రామచంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బచ్చుపల్లి గంగాధర్ రావు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను చైర్మన్ గునగంటి సురేష్ గౌడ్ ,వార్డు సభ్యులు పోలగోని రాములు గౌడ్ ,ఎస్సి సెల్ మండల నాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, కందికంటి రమేష్ ,గొడ్డేటి సైదులు, షేక్ మున్సీర్,తుమ్మల క్రిష్ణ,మరియు బిజిఆర్ యువత భారీగా పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఎలక్షన్ కమిటీకి కోదాడ నియోజకవర్గం నుండి దరఖాస్తు చేసుకున్న డాక్టర్ అంజి యాదవ్

**కోదాడ,ఆగస్టు 25మనం న్యూస్:** శుక్రవారం గాంధీభవన్ లో ఏఐసిసి ఎలక్షన్ కమిటీకి కోదాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న డా,, అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఈ మధ్యకాలంలో కన్యాకుమారుడు కాశ్మీర్ వరకు భారత్ జూడో యాత్ర చేసినాడు ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు, యువతకు,బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని కోదాడ కాంగ్రెస్ టికెట్ ఒక యువకుడిగా, విద్యావంతుడిగా,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా,ఓయూ జేఏసీ అధ్యక్షులుగా,తెలంగాణ బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న నాకు కోదాడ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని అన్నారు.కోదాడ నియోజకవర్గంలో 2018 సాధారణ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి కొన్ని జాతీయ పార్టీలకు దీటుగా మూడో స్థానంలో ప్రజలు నన్ను ఆదరించరని అన్నారు.అప్పటి నుండి ఇప్పటివరకు కోదాడ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ అవినీతిని ఎండ కడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం నిర్వహించిన మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 42 రోజులు పర్యటించి ప్రజాభిమానాన్ని చూరగొన్నానని అన్నారు.ఈ యాత్రలో ప్రజలు నాకు బ్రహ్మరథం పట్టారని యువనాయకత్వానికి,ఉద్యమకారుడికి ఒక అవకాశం కల్పిస్తారని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల మద్దతు ఉందని కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే గెలిచి తీరుతానని డా,, అంజి యాదవ్ అన్నారు.



## ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన జర్నలిస్టులు

**కోదాడ,ఆగస్టు 25మనం న్యూస్:** కోదాడ పట్టణంలో ఈనెల 27న జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియే షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రాని క్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు పడిశాల రఘు తెలిపారు.అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదీన ఆదివారం కోదాడ పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో తలసేమియా బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల పిల్లలకు మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.కాగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను టీ డబ్ల్యూ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి కిషన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు లు శు క్రవారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.కాగా జర్నలిస్టుల సామాజిక సేవలు అభినందించిన ఎమ్మెల్యే తప్పకుం డా హాజరు అవుతానని తెలిపారు. రక్తదానం చేసే దాతలు ఎవరైనా ఉన్నట్లయితే 9701415412, 99857 36962 నెంబర్ లకు సంప్రదించాలని రఘు కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సోమ ఎపంగు గణేష్,మరికంటి లక్ష్మణ్, పిడమర్తి గాంధీ ,,మాతంగి సురేష్,కుడుముల సైదులు ,చెరుకుపల్లి శ్రీకాంత్,గంధం వెంకటనారాయణ, చింతలపాటి సురేష్,తంగలపల్లిలక్ష్మణ్, నజీర్,బీమశేఖర్, భద్రం,వెంకన్న,శ్రీహరి,నరేష్ ,శ్రీను,రహీం,హరీష్,సైదులు,అంజి పాల్గొన్నారు.




## ఘనంగా వరలక్ష్మి దేవి పూజలు



**చింతపల్లి ఆగస్టు 25(మనం న్యూస్):** శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్భంగా చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామ పంచాయతీ లోని వెంకటేశ్వర్ నగర్లో శుక్రవారం భక్తులు అత్యంత విభవంగా పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ స్వగృహంలో శుక్రవారం వరలక్ష్మీదేవికి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. స్త్రీలు సౌభాగ్యంగా ఉండేందుకు పరమేశ్వరుడు పార్వతి దేవికి వరలక్ష్మి వ్రత విధానాన్ని వివరించారు. శ్రావణమాస పౌర్ణమి ముందు వస్తున్న శుక్రవారం రోజున వరలక్ష్మీదేవికి స్త్రీలు పూజ నిర్వహించడం ఆచార సంప్రదాయం. సర్పంచ్ మాట్లాడుతూ..... గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

# బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి..

**– బిపి మండల్ ఆశయాలను సాధించాలి... – ఓయూ జేఏసీ చైర్మన్, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట్ల స్వామియాదవ్**



**భువనగిరి, ఆగస్టు 25 (మనం న్యూస్):** బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బిపి మండల్ ఆశయాలను సాధించాలని ఓ యు జె ఏ సీ చైర్మన్ , బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తోట్ల స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బీపీ మండల జయంతి ఉత్సవ సభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో జన గణన చేపట్టి, కుల గణన చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బి పి మండల్ బీసీలకు రిజర్వేషన్ కల్పించడం ఆయన ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే పదవిని త్యాగం చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఎంపీగా ఎన్నికై దేశవ్యాప్తంగా బిపి మండల్ కమిషన్ చైర్మన్ బీసీలపై అధ్యయనం చేసి రిజర్వేషన్ కల్పించాలని రిపోర్ట్ ఇచ్చినట్లు తెలిపారు. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బీనవేని రాముయాదవ్ మాట్లాడుతూ సబ్బండ కులాలు రాజ్యాధికార విషయంలో ఒకదానిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలు అటు ఉన్నత వర్గంగా కాకుండా, కింది స్థాయి వర్గం కాకుండా మధ్యరకంగా ఉండడంతో రానున్న 20 సంవత్సరాలలో బీసీలు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలు విద్యను అభ్యసించాలని కోరారు. బీసీలు విద్య, ఉద్యోగం, బిజినెస్, రాజకీయంతో పాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. బీసీ కులాల వారు సమాజానికి కావాల్సిన వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. 500 సంవత్సరాల క్రితమే సైన్స్ పరంగా కులవృత్తుల అభివృద్ధి చెందాలన్నారు. కానీ అగ్రవర్ణాల కుట్రలో భాగంగా కుల వృత్తుల సైన్స్ తీసుకురాకుండా చేశారన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదిగిన వారు రాజకీయ రంగాల్లో రాణించి, నాయకత్వం వహించాలని కోరారు. బీపి మండల్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ప్రతి ఒక్కరూ బీపీ మండల్ చరిత్రను తెలుసుకొని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీపీ మండల్ చరిత్రను సిలబస్లో చేర్పించేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మామిడాల కిరణ్, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్ యాదవ్, వివిధ సంఘాల నాయకులు మిర్యల శ్రీనివాస్, బేల్లి చంద్రశేఖర్, గుండెబోయిన సురేష్ యాదవ్, అవిశెట్టి రమేష్ యాదవ్, కొడారి వెంకటేష్, సింహాద్రి, రమేష్, ఉప్పలయ్య, జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి జోరుగా చేరికలు

**–ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నకిరేకల్, ఆగస్టు 25,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి వలసల పరంపర కొనసాగుతుంది.శుక్రవారం నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన దాదాపుగా 50కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.పార్టీలో చేరిన వారిలో మొగిలి ఎల్లయ్య, మొగిలి కృష్ణ, మొగిలి శివాజీ ,మేడ వెంకన్న ,మేడ నాగరాజు ,మేడ సాయి, మొగిలి చంద్రయ్య ,బండమీది మాదార్, బండమీది సతీష్ ,బండమీది లక్ష్మి ,బండమీది సుస్మిత, మాదగోని నర్సయ్య, రాస్తపురి యాదయ్య, రుద్రక్షి రవి, ముచ్చపోతుల రాజు, మేడ చంద్రయ్య, చనగాని లక్ష్మయ్య, తండు నాగరాజు ,రాచకొండ లక్ష్మయ్య, ఉన్నారు

# సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి, ఆగస్టు 25 (మనం న్యూస్):** సొసైటీ సభ్యులకు అండగా ఉంటామని రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ లకు బీమా పాలసీ సౌకర్యం అమలు చేయడానికి కృషి చేస్తామని అధ్యక్షుడు గొట్టం ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్(సొసైటీ) ఆధ్వర్యంలో భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్టు మిత్రులు 6టీవీ రిపోటర్ బోల్లెపల్లి కిషన్ తల్లి అనారోగ్యంతో మరణించడంతో యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ తరపున ఆర్థిక సహాయం రూ.28,500 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నీల కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు గడ్డ మీది చంద్రయ్య, కోశాధికారి అరె కుమార్, సహాయ కార్యదర్శి మెరుగు అనిల్, ప్రచార కార్యదర్శి పాశం నవీన్, సభ్యులు కూరేళ్ల మల్లేశం, జి. మహేష్, రాజు గౌడ్, యం. నర్సింహాచారి, సిద్ధుల శివ, పల్లెర్ల కుమార్, ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన ఇరిగేషన్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి



**నాగార్జునసాగర్, ఆగస్టు 25 మనం న్యూస్):** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ను తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ కుటుంబ సమేతంగా సందర్శించారు. గురువారం నాగార్జునసాగర్ చేరుకున్న వీరు రెండు రోజులు పాటు సాగర్ లోని ప్రత్యేక పర్యటక ప్రాంతాలను సందర్శించారు. దీనిలో భాగంగా సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ ,సాగర్ డ్యాం ఎస్ ఈ నాగేశ్వరరావు ముఖ్య కార్యదర్శి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధ వనాని సందర్శించి బుద్ధ పాదాలకు పుష్పాంజలి ఘటించిన అనంతరం అక్కడ బుద్ధ చరిత వనంతో రావి మొక్కను నాటారు . అనంతరం మహా స్థూపాన్ని పలు ప్రదేశాలను సందర్శించారు. శుక్రవారం నాడు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును సందర్శించి అక్కడ డ్యామ్ అంతర్భాగంలోనే గ్యాలరీలను, స్పిల్ వే మరమత్తు పనులను పరిశీలించారు. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ నాగార్జునసాగర్ లోని విద్యుత్ ఉత్పత్తి వివరాలను ముఖ్య కార్యదర్శి కి తెలియజేశారు.అటుపై తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జున కొండను చేరుకొని అక్కడ మహా స్తూపం, సింహాల విహారం ,అశ్వమేధ యజ్ఞ పునర్మిత కట్టడాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను ,నాగార్జునకొండ చారిత్రక వివరాలను తెలియజేశారు. వీరితో పాటు సాగర్ డ్యాం ఈ ఈ మల్లికార్జునరావు డి ఈ లు పరమేష్ జె ఈ లు సత్యనారాయణ ,కృష్ణయ్య, మాధవి ,డ్యాం భద్రత అధికారి భాస్కర్ ,టూరిజం అధికారులు శ్రీధర్ రెడ్డి ,ఎల్లస్వామి తదితరులు ఉన్నారు.

## నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ



**అడవిదేవులపల్లి, ఆగస్టు 25, (మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల నూతన తహసీల్దార్గా యస్. సురేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన డిప్యూటీ తహసీల్దార్ గా పదోన్నతి పొంది సంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై అడవిదేవులపల్లి మండలనికి నూతన తహసీల్దార్ గా వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన దేశ్య నాయక్ యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలానికి బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రఘు ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ,సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరి,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న పోకల దేవదాస్



**చిట్యాల, ఆగస్ట్ 25(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థి టికెట్ ఇవ్వాలని గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్న పోకల దేవదాస్ ఆయన వెంట గార్లపాటి చంద్రశేఖర్, చేపూరి శేఖర్ రెడ్డి, ఏకారి లింగస్వామి త ది త ం ల ం పాల్గొన్నారు.